# India to become the global epicentre of Blue Economy: Sarbananda Sonowal

VISAKHAPATNAM, 23rd August 2023: Marking a significant milestone in India's progression towards blue economy, the Minister of Ports, Shipping & Waterways (MoPSW), & AYUSH, Shri Sarbananda Sonowal, delivered a special address at a pre-event roadshow held at Novotel, Visakhapatnam, today. Being a precursor to the upcoming Global Maritime India Summit 2023 (GMIS) 2023, the event spotlighted the strategic significance of fostering maritime growth and connectivity in the region.

During his special video address, Shri Sonowal underscored the importance of nurturing both worldwide and local collaborations while driving investments within the maritime sector. He further added, "India stands poised as the driving force shaping the next chapter in South Asia's maritime history, evolving into the global epicentre of the blue economy. This roadshow signifies not only our profound cultural connections but also our united aspiration to transform the nation into a monumental regional reality. We are confident that our maritime prowess, guided by a cooperative ideology and robust centralistic collaboration, will continue to flourish in the coming years."

"GMIS 2023 serves as a nexus for Indian and international maritime

(Contd. on pg.2)



# నౌకాయాన రంగంలో పెట్టుబడులకు అపార అవకాశాలు



▸▸ విశాఖ పోర్టు చైర్మన్ అంగముత్తు

విశాఖపట్నం, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): పోర్టులు, నౌకాయాన రంగంలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని, ఢిల్లీలో జరిగే గ్లోబల్ మేరీటైమ్ ఇండియా సదస్సు-2023కి వాటాదారులంతా తరలి రావాలని విశాఖపట్నం పోర్టు చైర్మన్ అంగముత్తు పిలుపునిచ్చారు. అక్టోబరు 17 నుంచి 19వ తేదీ వరకు ఢిల్లీలో జరగనున్న సదస్సు వివరాలు తెలిపేందుకు పోర్టు అధికారులు విశాఖలో బుధవారం రోడ్ షో నిర్వహించారు. దీనికి అధ్యక్షత వహించిన చైర్మన్ అంగముత్తు మాట్లాడుతూ, నౌకాయాన రంగం సుస్థిరత వైపు అడుగులు వేస్తోందన్నారు. సరకు రవాణాయే కాకుండా నౌకా నిర్మాణం, పర్యాటకం, సముద్ర ఉత్పత్తులు ఇలా అనేక రంగాలపై కేంద్రం దృష్టి పెట్టిందన్నారు. కేంద్ర పోర్టులు, నౌకాయాన జల రవాణా శాఖా మంత్రి శర్బానంద సోనోవాల్ వీడియో ద్వారా మాట్లాడుతూ ఆత్మ నిర్బర్ భారత్ కింద బ్లూ ఎకానమీకి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. సహాయ మంత్రి శంతన్ ఠాకూర్ మాట్లాడుతూ అంతర్జాతీయ వాణిజ్యంలో భారత్ ప్రగతి సాధిస్తోందన్నారు. సాగరమాల జాయింట్ సెక్రటరీ భూషణ్ కుమార్ ఢిల్లీ సదస్సు ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఏపీ మేరీటైమ్ బోర్డు చైర్మన్ కె.వెంకటరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సముద్రయాన రంగ పురోగతికి చర్యలు

**కేంద్ర మంత్రి శర్బానంద సోనోవాల్**



**జ్యోతి వెలిగిస్తున్న రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి అమర్‌నాథ్. చిత్రంలో విశాఖపట్నం పోర్టు ఛైర్మన్ అంగముత్తు, ఎంపీ జీవీఎల్ నరసింహారావు, తదితరులు**

ఈనాడు డిజిటల్, విశాఖపట్నం: భారతదేశం 'బ్లూ ఎకానమీ' దిశగా అడుగులు వేస్తోందని, గ్లోబల్ మారిటైం ఇండియా సమ్మిట్ (జీఎంఐఎస్)-2023 అందులో ఓ మైలురాయి అని కేంద్ర పోర్టులు, నౌకాయాన, జలరవాణా శాఖా మంత్రి శర్బానంద సోనోవాల్ పేర్కొన్నారు. కేంద్ర పోర్టులు, నౌకాయాన, జలరవాణా మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో అక్టోబరులో దిల్లీలో జీఎంఐఎస్ జరగనున్న నేపథ్యంలో విశాఖ పోర్టు ఆధ్వర్యంలో బుధవారం సన్నాహక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి వీడియో సందేశం అందజేశారు. సముద్రయాన రంగంలో వృద్ధి సాధించడంతోపాటు కనెక్టవిటీని సాధించాల్సిన ప్రాముఖ్యతను గుర్తించి భారత, అంతర్జాతీయ సముద్రయాన రంగానికి అనుసంధానంగా ఉపయోగపడేలా సదస్సు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 'ఆత్మ నిర్భర్ భారత్' కార్యక్రమంలో భాగంగా ఆ రంగంలో పెట్టుబడుల నిర్వహణకు ప్రపంచ వ్యాప్తంగా, స్థానిక సహకారాన్ని పెంపొందించడం ఈ సదస్సు ఉద్దేశమన్నారు.

● కేంద్ర సహాయ మంత్రి శంతను ఠాకూర్ వీడియో సందేశంలో మాట్లాడుతూ అంతర్జాతీయ వాణిజ్యంలో భారత్ పాత్రను బలోపేతం చేసేందుకు ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పోర్టుల నిర్మాణాలను వివరించారు. 100కు పైగా దేశాలతో వాణిజ్య సంబంధాలను పెంపొందించడంలో రాష్ట్రం కీలకంగా వ్యవహరిస్తోందన్నారు. ● పోర్టు ఛైర్మన్ ఎం.అంగముత్తు మాట్లాడుతూ ఈ సదస్సు ద్వారా సముద్రయాన రంగం సుస్థిరత దిశగా అడుగులు వేస్తుందని, నౌకాయాన అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సాగరమాల జాయింట్ సెక్రటరీ భూషణ్ కుమార్ మాట్లాడుతూ దిల్లీలో అక్టోబరు 17 నుంచి 19 వరకు జరిగే సదస్సులో రాష్ట్ర ప్రభుత్వం, పోర్టు వాటాదారులు పాల్గొనాలని ఆహ్వానించారు. భాజపా ఎంపీ జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ విశాఖపట్నం పోర్టు, కేంద్ర పర్యాటక శాఖలు సంయుక్తంగా నిర్మిస్తున్న క్రూయిజ్ టెర్మినల్‌తో భవిష్యత్తులో నౌకాయాన రంగంలో నూతన మార్పులకు శ్రీకారం చుట్టొచ్చన్నారు. రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ కాయల వెంకట రెడ్డి మాట్లాడుతూ పోర్టుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో ఏపీ మారిటైం బోర్డు డిప్యూటీ సీఈవో రవీంద్రనాథ్ రెడ్డి, ఇన్‌లాండ్ వాటర్‌వేస్ బోర్డు ఛైర్మన్ దిలీప్ కుమార్, ఎమ్మెల్సీ రఘువర్మ, పోర్టు డిప్యూటీ ఛైర్మన్ దుర్గేష్ కుమార్ దూబే, పోర్టు అధికారులు, భాగస్వామ్య వ్యాపారులు పాల్గొన్నారు.

# నెలరోజుల్లో క్రూయిజ్ టెర్మినల్ ప్రాజెక్టు ప్రారంభిస్తాం

- రాష్ట్ర ప్రభుత్వ సహకారంతోనే పోర్టు అభివృద్ధి
- జీఎంఐఎస్–2023తో సముద్ర రవాణాలో మరిన్ని అవకాశాలు
- విశాఖ పోర్టు అథారిటీ ఛైర్మన్ డా.అంగముత్తు



**మాట్లాడుతున్న పోర్టు ఛైర్మన్ డా.అంగముత్తు, ఏపీ మారీటైమ్ బోర్డు డిప్యూటీ సీఈవో రవీంద్రనాథ్‌రెడ్డి, పోర్టు డిప్యూటీ ఛైర్మన్ దూబే**

సాక్షి, విశాఖపట్నం : అంతర్జాతీయ పర్యాటకుల్ని ఆకర్షించేలా విశాఖపట్నం పోర్టు కేంద్రంగా తూర్పు తీరంలో నిర్మించిన తొలి క్రూయిజ్ టెర్మినల్‌ను మరో నెల రోజుల్లో ప్రారంభించనున్నామని పోర్టు ఛైర్మన్ డా.అంగముత్తు ప్రకటించారు. అక్టోబర్‌లో న్యూఢిల్లీలో కేంద్ర పోర్టులు, నౌకాయాన, జలరవాణా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గ్లోబల్ మేరీటైమ్ ఇండియా సమ్మిట్–2023కు ఆహ్వానం పలుకుతూ విశాఖ పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో రోడ్‌షో పేరుతో బుధవారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును ప్రారంభించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్‌నాథ్.. రూ.16 వేల కోట్లతో ప్రభుత్వం నిర్మిస్తున్న కొత్త పోర్టుల వల్ల.. రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సదస్సు అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో పోర్టు ఛైర్మన్ డా.అంగముత్తు మాట్లాడుతూ జీఎంఐఎస్–2023 ద్వారా సముద్రయాన రంగం సుస్థిరత వైపు అడుగులు వేస్తుందని అభిప్రాయపడ్డారు. నౌకాయాన అభివృద్ధి, పురోగతికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఢిల్లీలో జరిగే సమ్మిట్‌లో ఏపీ ప్రభుత్వంతో పాటు నౌకాయాన రంగంలో ఉన్న పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర సహకారంతో ఆంధ్రప్రదేశ్‌తో పాటు విశాఖపట్నం అభివృద్ధి దిశగా పయనిస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పోర్టును మరింత సుస్థిర అభివృద్ధి చేయడంతో పాటు, సామర్థ్యాన్ని విస్తరింపజేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. స్టేక్ హోల్డర్స్, విశాఖ ప్రజల సహకారంతో... సులభతర వాణిజ్య అవకాశాలకు స్వర్గధామంగా పోర్టు అడుగులు వేస్తోందని వివరించారు. పర్యాటక రంగానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహకారం అందుతోందన్నారు. పోర్టులో నిర్మిస్తున్న క్రూయిజ్ టెర్మినల్ పనులు దాదాపు పూర్తయ్యాయనీ.. నెలరోజుల్లో ప్రారంభించనున్నామని తెలిపారు. ఏపీ మారీటైమ్ బోర్డు డిప్యూటీ సీఈవో లెఫ్టినెంట్ కమాండర్ బీఎం రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ పోర్టులకు అనుసంధానంగా పారిశ్రామిక అభివృద్ధి జరుగుతోందనీ... అందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దూరదృష్టితో ఆలోచించి.. ప్రస్తుతం రాష్ట్రంలో నిర్మిస్తున్న ప్రతి పోర్టుకు అనుబంధంగా 4 వేల ఎకరాల వరకూ ల్యాండ్ బ్యాంక్‌ని అభివృద్ధి చేస్తున్నారని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రాయితీలు వినియోగించుకొంటూ ఔత్సాహిక పెట్టుబడిదారులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఛైర్మన్ దుర్గేష్‌కుమార్ దూబే పాల్గొన్నారు.

# కాకినాడ యాంకరేజ్ పోర్టు ఏడాదిలోగా పూర్తి

- డిసెంబర్‌లో రామాయపట్నం పోర్టుకు మొదటి నౌక
- చురుగ్గా నాలుగు పోర్టుల నిర్మాణం
- వాటికి అనుబంధంగా ఫిషింగ్ హార్బర్లు, లాండింగ్ సెంటర్లు
- వీటి ద్వారా లక్ష మందికి ఉపాధి
- రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వెల్లడి
- గ్లోబల్ మారిటైం ఇండియా సమ్మిట్ రోడ్‌షో ప్రారంభించిన మంత్రి
- వర్చువల్‌గా పాల్గొన్న కేంద్ర మంత్రి శర్బానంద సోనోవాల్



రోడ్‌షో ప్రారంభిస్తున్న మంత్రి అమర్‌నాథ్, ఎంపీ జీవీఎల్, పోర్టు చైర్మన్ డా.అంగముత్తు

**సాక్షి, విశాఖపట్నం:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తూ, జల రవాణాను మెరుగుపరుస్తూ, పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టిస్తున్నారని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చెప్పారు. అక్టోబర్ 17 నుంచి న్యూఢిల్లీలో జరిగే అంతర్జాతీయ మారిటైం ఇండియా సదస్సు కోసం విశాఖపట్నం పోర్టు ఆధ్వర్యంలో బుధవారం ఇక్కడ రోడ్‌షో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మంత్రి అమర్‌నాథ్, రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు, పోర్టు చైర్మన్ డా.అంగముత్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్‌నాథ్ రాష్ట్రంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, కారిడార్ల అభివృద్ధిని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.16 వేల కోట్లతో నాలుగు ఓడ రేవుల్ని అభివృద్ధి చేస్తోందని తెలిపారు. 16 నెలల్లోగా కాకినాడ యాంకరేజ్ పోర్టు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. రామాయపట్నం పోర్టుకి ఈ డిసెంబర్‌నాటికి మొదటి నౌక వస్తుందని చెప్పారు. పోర్టులకు అనుబంధంగా రాష్ట్రంలో రూ.4 వేల కోట్లతో 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. వీటి ద్వారా లక్ష మందికి పైగా ఉపాధి పొందుతారన్నారు. 100కి పైగా దేశాలతో వాణిజ్య సంబంధాలను పెంపొందించడంలో ఆంధ్రప్రదేశ్ కీలకంగా వ్యవహరిస్తోందని చెప్పారు. ప్రస్తుతం ఏపీలో పోర్టుల సామర్థ్యం 320 మిలియన్ మెట్రిక్ టన్నులుండగా.. 2025–26 నాటికి అదనంగా 110 మిలియన్ మెట్రిక్ టన్నులకు చేరనుందని అమర్‌నాథ్ తెలిపారు. విశాఖలో నిర్మిస్తున్న క్రూయిజ్ టెర్మనల్ నౌకాయాన రంగంలో నూతన మార్పులకు శ్రీకారం చుడుతుందని ఎంపీ జీవీఎల్ నరసింహారావు అన్నారు. ప్రభుత్వం నిర్మిస్తున్న ప్రతి పోర్టుకు అనుబంధంగా 4 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ సిద్ధం చేసినట్లు ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి చెప్పారు. వర్చువల్‌గా కేంద్ర పోర్టులు, నౌకాయాన శాఖ మంత్రి శర్బానంద సోనోవాలా, మరో కేంద్ర మంత్రి శాంతాను ఠాకూర్ వర్చువల్‌గా మాట్లాడారు. సాగర్‌మాల జాయింట్ సెక్రటరీ భూషణ్‌కుమార్, విశాఖ పోర్టు చైర్మన్ డా. అంగముత్తు, ఏపీ మారిటైం బోర్డు డిప్యూటీ సీఈవో రవీంద్రనాథ్‌రెడ్డి ఏపీ ఇన్‌లాండ్ వాటర్‌వేస్ చైర్మన్ దంతులూరి దిలీప్‌కుమార్, డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఎండీ కెప్టెన్ దివాకర్ పాల్గొన్నారు.

# విశాఖపట్నంలో గ్లోబల్ మారీటైం ఇండియా సమ్మిట్ 2023 రోడ్ షో




విశాఖపట్నం (విజయభాను న్యూస్): అక్టోబర్ 2023న న్యూ ఢిల్లీ కేంద్రంగా కేంద్ర పోర్టులు నౌకాయాన జలరవాణా మంత్రిత్వ శాఖ అధ్వర్యంలో గ్లోబల్ మారీటైం ఇండియా సమ్మిట్ ను నిర్వహంచనున్నారు. ఈ సదస్సుకు ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిధిగా హాజరు కానున్నారు. మూడవ విడత గ్లోబల్ మారీటైం ఇండియా సమ్మిట్ ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సదస్సు తరువాత మారీటైం పరిశ్రమ రూపురేఖలు మారుతాయని అంచనా వేస్తున్నారు. ఫిక్కి ఈ ఈవెంట్ కు అధికారిక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. ఈ సందర్భంగా పోర్టు చైర్ పర్సన్ డా ఎం అంగముత్తు మాట్లాడుతూ విశాఖపట్నం పోర్టు, ప్రభుత్వ, ప్రైవేటు ఏజెన్సీలతో దాదాపు 34 వేల కోట్ల రూపాయల విలువైన పెట్టుబడుల కోసం ప్రతిపాదనలు చేసినట్లు వెల్లడించారు. అక్టోబర్ లో ఢిల్లీలో జరిగే సదస్సులో వాటికి సంబంధించిన ఒప్పందాలపై సంతకాలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. విశాఖపట్నంలో నేడు (23-08-2023)న జరగనున్న రోడ్డు షోలో కేంద్ర పోర్టులు నౌకాయాన జలరవాణా మంత్రి శర్బానంద సోనోవాల్ వీడియో సందేశాన్ని అందిచనున్నారు. ఇందులో ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో మారీటైం పరిశ్రమ ఏ విధంగా అభివృద్ధి చెందింతో ఆయన వివరించనున్నారు. సహాయ మంత్రి శంతనూ ఠాకూర్ తన సందేశంలో భారత దేశ పురోగతిల సముద్ర యానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

విశాఖపట్నంలో జరిగే రోడ్డు షోలో కేంద్ర, రాష్ట్ర మంత్రిత్వ శాఖల ప్రతినిధులు, ఏపి మారీటైం , విశాఖపట్నం జిల్లా ఉన్నతాధికారులు, స్టివెడోర్స్, మరియు స్టేక్ హోల్డర్స్ పాల్గొంటారు.

# Roadshow organised in city as a run-up to Global Maritime India Summit

**Andhra Pradesh will emerge as the leading State in the country in port-based industries, says IT Minister adding that the State government is giving utmost priority to the maritime sector**

**The Hindu Bureau**
VISAKHAPATNAM

Visakhapatnam Port Authority (VPA) organised a roadshow here on Wednesday as part of a series of nationwide roadshows under the guidance and direction of the Ministry of Ports, Shipping & Waterways to invite and attract clients and various stakeholders to actively participate in the three-day Global Maritime India Summit 2023 (GMIS) starting on October 17 in Delhi.

Representatives of Port Authorities, Ports, private and public port operators, State Tourism Boards, shipping liners, logistics companies, warehousing operators, captive ports and jetty operators, banks, financial institutions, academic institutions, researchers, incubators, start-ups, consulting firms, etc. will participate in the summit.



IT and Industries Minister Gudivada Amarnath addressing the gathering at the roadshow organised by the VPA, in Visakhapatnam on Wednesday. K.R. DEEPAK

Information Technology and Industries Minister Gudivada Amarnath participated in the roadshow as the chief guest. He said that Andhra Pradesh will emerge as the leading State in the country in port based industries, and there are plenty of opportunities to achieve this. He said that the State government is giving utmost priority to the maritime sector and an example of this is the establishment of four new ports on a large scale covering almost all coastal districts.

Rajya Sabha member G.V.L. Narasimha Rao said that the Union Government headed by Prime Minister Narendra Modi is giving priority to the maritime sector to play a vital role in the economic development of the country. With a vast coastline of more than 7,500 kilometres, the country is one of the largest maritime nations in the world, he added.

VPA Chairman Madhaiyaan Angamuthu said that VPA is the co-ordinator of State's participants in the summit.

# 'VPA striving to make city international tourist hub'

**The Hindu Bureau**
VISAKHAPATNAM

Visakhapatnam Port Authority (VPA) is making all efforts to make Visakhapatnam as an international tourist hub in Andhra Pradesh. The much-awaited cruise terminal is one of the efforts, which will be operational next month, VPA Chairman M. Angamuthu said in a brief interaction with the media on the sidelines of the roadshow organised in run up to the Global Maritime India Summit.

"In future, the number of international tourists will increase as many tourism projects are coming up in the State," Mr. Angamuthu added.

# VPA conducts roadshow ahead of GMIS 2023

**EXPRESS NEWS SERVICE**
@ Visakhapatnam

VISAKHAPATNAM Port Authority (VPA) on Wednesday held a roadshow ahead of Global Maritime India Summit 2023. Chairperson of VPA M Angamuthu stated is a steppingstone towards progress and transformation, laying the groundwork for a dynamic maritime future.

"With a focus on a sustainable maritime sector, we pride ourselves as regional frontrunners wherein GMIS 2023 acts as the stage illuminating a vibrant maritime future and requesting the stakeholders, AP State Government, and other players to actively participate in the upcoming GMIS 2023 at New Delhi," he noted. Gudivada Amarnath, IT Minister, highlighted the Indian maritime sector's potential as a catalyst for both domestic and international connectivity.

# బ్లూ ఎకానమీ అభివృద్ధికి సత్వర చర్యలు

విశాఖపట్నం, ఆగస్టు 23, ప్రభాతవార్త

సముద్ర జలాలను ఉపయోగించుకుంటూ తద్వారా వాణిజ్య వ్యాపార విస్తరణ మెరుగుపరిచే అంశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సత్వరం కృషి చేస్తున్నాయని వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం నగరంలోని ఒక ప్రముఖ హోటల్ నందు గ్లోబల్ మేరీటైం ఇండియా సమ్మిట్ 2023 సన్నాహక సమావేశం రోడ్‌షో నిర్వహించిన సందర్భంగా పలువురు ప్రముఖులు బ్లూ ఎకానమీ అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. తీరప్రాంతం వేలాది కిలోమీటర్లు విస్తరించి ఉన్న భారతదేశంలో రవాణా సౌకర్యాలు మెరుగు పోర్టుల ఆధునీకరణ, పర్యాటక అభివృద్ధి, ఫిషింగ్ హార్బర్ల నిరా ్మణం అభివృద్ధి సముద్ర ఉత్పత్తుల ఎగుమతి దిగుమతులు ఇతర అంశాలపై దృష్టి పెట్టి ఆ దిశగా గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించినట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ముఖ్యఅతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు మంత్రితో పాటు రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు, పోర్టు చైర్మన్ అంగముత్తు మారిటైమ్ బోర్డు చైర్మన్ డిప్యూటీ సీఈవో డాక్టర్ డ్రెజ్జింగ్ కార్పొరేషన్ చైర్మన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మేరీ టైం విభాగం సాగరమాల ద్వారా చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల గురించి సవివరంగా తెలయిజేశారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్రం నాలుగు చోట్ల సుమారు 16వేల కోట్ల రూపాయల వ్యయంతో నాలుగు ఓడరేవుల అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పెట్రోలియం ఉత్పత్తులకు సంబంధించిన కార్యకలాపాల నిర్వహణ నిమిత్తం ప్రభుత్వం ప్రత్యేక కారిడార్లను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. బిజెపీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విశాఖ పోరు ట సహా అన్ని పోర్టులను అభివృద్ధి చేసి దిశలో కోస్టల్ కారిడార్లను అభివృద్ధి చేస్తుందన్నారు. విశాఖ పోర్టు అభివృద్ధి దిశగా పరుగు తీస్తూ రాబోయే రోజుల్లో సామర్ధ్యాన్ని మరో వంద మిలియమన్ టన్నుల సామర్థ్యాన్ని పెంచుకునే దిశలో పరుగు తీస్తుందన్నారు. దేశంలో 12 మేజర్ పోర్టు దాదాపు 200 చిన్నపోర్టు ఉన్నాయని వీటి ద్వారా సరుకు రవాణా వేగవంత అవుతుందని చెప్పారు. అక్టోబర్ 17 నుంచి 19వ తేదీ వరకు ఢిల్లీలో జరగబోయే అంతర్జాతీయ సమ్మిట్ ను ప్రధాని ప్రారంభిస్తారని ప్రకటించారు కార్యక్రమంలో ఏపీ మేరీ టైం బోర్డు చైర్మన్ కె వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధికి తోడ్పాటును అందిస్తుంది అన్నారు. మేరీ టైం సమ్మిట్ లో పాల్గొనడానికి ఆసక్తి కలిగిన పెట్టుబడుదారులందరూ ప్రణాళికలతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో పోర్టు చైర్మన్ అంగముత్తు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ సమ్మిట్ ను విజయవంతం చేయడానికి విశాఖ పోర్టు అన్ని విధాల కృషి చేస్తుందని తెలిపారు. అంతర్జాతీయంగా సమే ్మట్‌కు ప్రాచుర్యం పెంచేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతూ విదేశీ పెట్టుబడులను సైతం ఈ రంగంలో ఆకర్షించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు.

# బ్లూ ఎకానమీ అభివృద్ధికి సత్వర చర్యలు





- సముద్ర జలాలను ఉపయోగించుకుంటూ తద్వారా వాణిజ్య వ్యాపార విస్తరణ
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సత్వర కృషి చేస్తున్నాయని వక్తలు అభిప్రాయం
- ఔత్సాహిక పెట్టుబడిదారులకు గ్లోబల్ మారీటై సమ్మిట్ సువర్ణ అవకాశం : పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్, పోర్టు చైర్మన్ అంగముత్తు

11లో






# రూ.16 వేల కోట్లతో పోర్టుల నిర్మాణం

## రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్



మాట్లాడుతున్న మంత్రి అమర్‌నాథ్

విశాఖపట్నం, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రూ.16 వేల కోట్లతో నాలుగు పోర్టులను నిర్మిస్తున్నామని పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పేర్కొన్నారు. హోటల్ నోవాటెల్‌లో విశాఖపట్నం పోర్టు బుధవారం నిర్వహించిన రోడ్ షోను ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మరో ఐదు ప్రాంతాల్లో ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం జరుగుతోందన్నారు.ఇటీవలె విశాఖ నుంచి భోగాపురం వరకు కోస్టల్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం రూ.6,500 కోట్లు మంజూరు చేసిందన్నారు. దేశంలోనే అతి పెద్దదైన పీసీపీఐఆర్ ఏపీలోనే వుందని, నక్కపల్లి క్లస్టర్‌లో పరిశ్రమల ఏర్పాటుకు 4,500 ఎకరాలు అందుబాటులో ఉందన్నారు. ఎన్‌టీపీసీ 13 వేల ఎకరాల్లో రూ.1.5 లక్షల కోట్ల పెట్టుబడితో గ్రీన్ హైడ్రోజన్ హబ్ అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు చేయనున్నదన్నారు. కార్యక్రమంలో ఏపీ మేరీటైమ్ బోర్డు ఛైర్మన్ కె.వెంకటరెడ్డి, విశాఖ పోర్టు ఛైర్మన్ అంగముత్తు, డీసీఐ ఎండీ, సీఈవో కెప్టెన్ దివాకర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ మారీటైం సమ్మిట్ సువర్ణ అవకాశం

(మొదటి పేజీ తరువాయి)

అక్టోబర్‌లో ఢిల్లీలో గ్లోబల్ మారిటైమ్ ఇండియా సమ్మిట్ 2023 నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ప్రస్తుతం దేశంలోని ఇండ్రస్టీలన్ని పోర్ట్ ఆధారితంతో వస్తున్నాయని తెలిపారు. పెట్టుబడులు పెట్టె ఆలోచనలు ఉన్నవారికి ఇది సరి అయిన వేదిక అని పేర్కొన్నారు. మారి టైంలో పెట్టుబడి పెట్టే ఔత్సాహితులకు కావలసిన వసతులు గురించి, కేంద్ర ప్రభుత్వం పథకాల గురించి తాము వివరిస్తామని తెలిపారు. ఢిల్లీలో జరిగే సమ్మిట్ కి అన్ని పోర్టుల అధారిటీల అధికారులు వస్తారని ఆయన వెల్లడించారు. క్రూయిజ్ టెర్మినల్ కూడా నిర్మాణము పూర్తి అయిందని, ఒక నెలలో ప్రారంభించడానికి సిద్ధంగా ఉందని ప్రకటించారు. కొత్తగా పెట్టుబడులు పెట్టే వారికి ఇది మంచి వేదిక ఉంటుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఔత్సాహిక పెట్టుబడిదారులకు గ్లోబల్ మారీటైం సమ్మిట్ సువర్ణావకాశం

## పోర్ట్ చైర్మన్ అంగముత్తు




**విశాఖపట్నం, న్యూస్‌లీడర్, ఆగస్టు 23:** ఔత్సాహిక పెట్టుబడిదారులకు గ్లోబల్ మారీటైం సమ్మిట్ సువర్ణ అవకాశం కల్పిస్తుందని పోర్ట్ చైర్మన్ అంగముత్తు తెలిపారు. గ్లోబల్ మారీటైం ఇండియా సమ్మిట్ -2023 ఈ ఏడాది అక్టోబర్ 17-19 తేదీల్లో న్యూఢిల్లీలో జరగనున్న బుధవారం మధ్యాహ్నం బీచ్ రోడ్‌లోని నోవాటల్ హోటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సమ్మిట్ కొన్ని నెలల క్రితం రాష్ట్రంలో జరిపామని, మంచి ఫలితం వచ్చిందన్నారు. ఇప్పుడు కేంద్రంలో

మిగతా 2లో..